# పత్తి కొనుగోలుకు 23 సెంటర్లు

## కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో సెంటర్ల నిర్వహణ

- నవంబర్ మొదటి వారం నుంచి కొనుగోళ్లు
- కేంద్రాల వద్ద మద్దతు ధర, తేమ శాతంపై ఫ్లెక్సీలు
- రైతులకు డబ్బు చెల్లింపులో ఈ సారి కొత్త విధానం
- బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం తప్పనిసరి
- సహకరించేందుకు సెంటర్ల వద్ద హెల్ప్ డెస్కుల ఏర్పాటు

వరంగల్, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): పత్తి కొనుగోలు కోసం ప్రభుత్వం వరంగల్ జిల్లాలో 23కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వాటిని కాటన్ జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేయనుంది. నవంబర్ మొదటి వారం నుంచి ఆయా కేంద్రాల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా కొనుగోలు చేయనుంది. వానకాలం పత్తి దిగుబడి ఇప్పటికే ప్రారంభం, కొద్ది రోజులుగా మార్కెట్‌కు వస్తోంది. ప్రభుత్వం పత్తి మద్దతు ధరలను ఇటీవల ప్రకటించింది. క్వింటాల్‌కు పొడవు పింజ రకం రూ.7,020, మధ్య పింజ రకం రూ.6,620గా నిర్ణయించింది. తేమ శాతం 8లోపు ఉండాలని స్పష్టం చేసింది. వానకాలం పత్తి దిగుబడి వస్తుండడంతో కొద్ది రోజుల క్రితం కలెక్టర్ పీ ప్రావీణ్య మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు, కొలతలు, సీసీఐ తదితర శాఖల అధికారులు, కాటన్ జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం, రైతుల కోసం మౌలిక వసతులు కల్పించటంపై పలు సూచనలు చేశారు. సీసీఐ ద్వారా సాధ్యమైనంత త్వరలో పత్తి కొనుగోళ్లను ప్రారంభించాలని ఆదేశించారు.

### కొనుగోలు కేంద్రాలు ఇవీ..

మార్కెటింగ్ శాఖ జిల్లాలో 23 పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేసింది. వీటిలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో 18, నెక్కొండ, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ పరిధిలో రెండేసి, నర్సంపేట మార్కెట్ పరిధిలో ఒకటి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. వీటిని నిర్వహించే కాటన్ జిన్నింగ్ మిల్లులను కూడా ప్రతిపాదించింది. పరిశీలించిన ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పత్తి కొనుగోలు కేంద్రం నిర్వహించే ప్రతి జిన్నింగ్ మిల్లులో రైతుల కోసం టెంటు, కుర్చీలు, తాగునీటి వంటి మౌలిక వసతులు కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లుల యజమానులకు సూచించారు. మద్దతు ధర, తేమ శాతం వివరాలను తెలియజేయడానికి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

### బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింకు

కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించిన రైతులకు చెల్లింపుల్లో ఈసారి కొత్త విధానం అమల్లోకి రానుంది. దీనిపై అధికారులు కొద్ది రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేసుకున్న రైతుల వద్ద మాత్రమే పత్తి కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. సీసీఐ నేరుగా ఏబీపీఎస్, పీఎఫ్ఎంఎస్ ద్వారా వారి ఆధార్‌కి లింక్ చేసిన బ్యాంకు ఖాతాలోకి నగదును జమ చేస్తుందని, రైతులు తమ ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోకుంటే పత్తి కొనే అవకాశం ఉండదని పేర్కొంటున్నారు.

### వచ్చే వారం నుంచి కొనుగోళ్లు

సీసీఐ ద్వారా జిల్లాలో 23 సెంటర్లలో పత్తిని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నవంబర్ మొదటి వారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతాయి. కాటన్ జిన్నింగ్ మిల్లుల యజమానులు రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈసారి కొత్తగా అమల్లోకి వచ్చే చెల్లింపుల విధానం వల్ల రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద హెల్ప్ డెస్కులను నిర్వహిస్తాం. ఆధార్‌తో బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని, ఆ తర్వాత ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని రైతులకు తెలియజేస్తాం. రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధర పొందాలి.



– ప్రసాదరావు,
మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి, వరంగల్

# బెల్టు షాపులను తనిఖీ చేసిన అధికారులు



ధర్మారంలో బెల్టుషాపును తనిఖీ చేస్తున్న అధికారులు

నడికూడ, అక్టోబర్ 29: మండలంలోని ధర్మారం, రామకృష్ణాపురం, కంఠాత్మకూర్ గ్రామాల్లోని బెల్టుషాపులను ఎలక్షన్ అధికారి ఎంసీసీ టీం శేషాద్రిస్వామి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో బెల్టుషాపులను నిర్వహించొద్దని అన్నారు. షాపుల్లో మద్యం అక్రమంగా విక్రయిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం రోడ్డుపై వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, ఎస్సై రవీందర్, వీడియోగ్రాఫర్ కోడెపాక భాస్కర్ పాల్గొన్నారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు, అక్టోబర్ 29: మండల సర్వ సభ్య సమావేశం ఈనెల 31వతేదీ మంగళవారం ఎంపీపీ మార్క సుమలత అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు నివేదికలతో ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని కోరారు.



చలివాగు మెయిన్ కెనాల్‌కు కొప్పుల శివారులో గండిపడి వృథాగా పోతున్న నీరు



చలివాగు తూము షెట్టర్ మూసేస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్

# చలివాగు మెయిన్ కెనాల్‌కు గండి

- రాత్రంతా వృథాగా పోయిన సాగునీరు
- తూము షెట్టర్‌ను మూసేసిన ఎంపీటీసీ, సర్పంచ్

శాయంపేట, అక్టోబర్ 29: మండలంలోని కొప్పుల శివారు చలివాగు ప్రాజెక్టు మెయిన్ కెనాల్‌కు భారీ గండి పడింది. దీంతో రాత్రి నుంచి నీరు వృథాగా పోయింది. ఆదివారం ఉదయం స్థానిక సర్పంచ్ గోలి మాధురీ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ వెళ్లి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. వారు రాకపోవడంతో సర్పంచ్, ఎంపీటీసీ శ్రీనివాస్ స్థానికులతో కలిసి చలివాగు ప్రాజెక్టు ప్రధాన తూము షెట్టర్ మూసేశారు. చలివాగు ప్రాజెక్టు కింద ఆయకట్టుకు గతంలో సాగు నీటిని విడుదల చేయగా, మెయిన్ కెనాల్ ద్వారా 14 కిలోమీటర్లలోని జయశంకర్ జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట వరకు నీటిని అందిస్తున్నారు. కొప్పుల శివారులోని బ్రిడ్జి సమీపంలో మెయిన్ కెనాల్ కుడివైపు రివిట్‌మెంట్ కొట్టుకుపోయి శనివారం రాత్రి భారీ గండి పడింది. దీంతో రాత్రి నుంచి నీరు వృథాగా వెళ్లి పక్కనున్న ఒర్రెలోకి వెళ్లింది. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉండగా గండి పడడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐబీ అధికారులు వెంటనే స్పందించి గండిని పూడ్చివేయాలని కోరుతున్నారు. కాగా ఐబీ డీఈ గిరిధర్‌ను ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

# చల్లా గెలుపు కోసం అరుణాచలంలో గిరిప్రదక్షిణ

దామెర, అక్టోబర్ 29 : మండలంలోని ముస్త్యాలపల్లి సర్పంచ్ వడ్డెపల్లి శ్రీనివాస్, కార్యకర్తలు తమిళనాడు రాష్ట్రం అరుణాచలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివాలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆదివారం శివుడికి గిరిప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని, మరోసారి భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుకున్నట్లు తెలిపారు. మూడోసారి ముచ్చటగా పరకాల గడ్డపై చల్లా గులాబీ జెండా ఎగురవేసి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

# గంగదేవిపల్లిలో మేడ్చల్, మల్కాజ్‌గిరి బృందాల పర్యటన

గీసుగొండ, అక్టోబర్ 29: జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లికి ఆదివారం ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా మల్కాజ్‌గిరి మండలంలోని రావత్‌కోల్, నూతన్‌కల్, మెదక్ జిల్లా శివంపేట మండలం ఏదులాపురం నుంచి 50మంది మహిళలు గ్రామాన్ని సందర్శించారు. వారికి గ్రామాభివృద్ధిని శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి క్లుప్తంగా వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో మద్యపానం నిషేధమని, అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వాడుతారని తెలియజేశారు. వంద శాతం పన్నులు చెల్లిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకే అందేలా గ్రామ సభలో తీర్మానం చేస్తామన్నారు. కమిటీల సభ్యులు సరోజన, మేడిద సుశీల పాల్గొన్నారు.




గంగదేవిపల్లిని సందర్శించిన బృందంతో శిక్షణ మేనేజర్ రాజమౌళి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, MOHAMMED ISAQ, S/o. MOHAMMED YOUSUF, R/o. H.No. 2-4-709, Ramnagar, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S, India have Changed my name to MOHAMMAD ISHAQUE and solemnly declare.
NTW-00

WANTED
★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

HMDA అప్రూవ్డ్ ప్లాటు
★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565